జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
మంగళవారం 24 జూన్ 2025 పేజీలు : 10



ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరూ

# ఇళ్ళు నిర్మాణాన్ని త్వరగా నిర్మించాలి



ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. సోమవారం ధరూర్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉత్తర్వులు పంపిణీ కార్యక్రమంలో గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తో కలిసి పాల్గొని,లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అనేక పథకాలు చేపట్టిందని పేర్కొన్నారు.ఇల్లు లేని ప్రతి కుటుంబానికి స్వంత గృహం కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇందిరమ్మ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గానికి మంజూరైన 3,500 ఇళ్లలో ధరూర్ మండలానికి తొలి విడతలో 830 ఇండ్లు కేటాయించామని తెలిపారు

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి: ప్రజావాణికి 156 ఫిర్యాదులు



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 156 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావులకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ..

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచాలి



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్యను గణనీయంగా పెంచేందుకు ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల విద్యాశాఖ అధికారులు క్లస్టర్ హెడ్మాస్టర్లతో విద్యార్థుల నమోదు, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, ఉపాధ్యాయుల నియామకాలు సైతం జరిగినందున ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఘనంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి జన్మదిన వేడుకలు



- భారీగా తరలివచ్చిన అభిమానులు
- శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే లు
- విజయవంతమైన రక్తదాన శిబిరం

# దివ్యాంగులకు హక్కులను కల్పించాలి

-ఏ సి పి శ్రీరామ్ ఆర్య



**నాగర్ కర్నూల్ : జూన్ 23ప్రజా జ్యోతి** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు సోమవారం తూడుకుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నాల్సా లీగల్ సర్వీసెస్ టు పర్సన్స్ విత్ మెంటల్ నెస్ అండ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజేబులిటీస్ స్కీం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసిపి శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ హాజరై మాట్లాడుతూ దివ్యాంగులు తమ హక్కులు పొందే విధంగా కేంద్ర రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని వారికి సామర్థ్యాన్ని పెంచుకొనుటకు పరిస్థితులు కల్పించాలని వైకల్యం కారణంగా తక్కువ చూపు చూడరాదని వ్యక్తిగత స్వేచ్ఛను హరించరాదని అనువైన వసతి సౌకర్యాలు కల్పించాలని అన్నారు.వైకల్యం గల వ్యక్తులను ఏ పద్ధతిలోనైనా హింసించడం క్రూరంగా ప్రవర్తించడం అనుమతి లేకుండా పరిశోధనలు చేయడం దాడి చేయడం బెదిరించడం ఆహారం ఇవ్వకపోవడం లైంగికంగా వేధించడం వంటి చర్యలు ఎవరైనా చేసినట్లయితే వారికి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష,50 వేల నుంచి 5 లక్షల వరకు జరిమానా విధించబడుతుందన్నారు.తల్లిదండ్రుల నుండి కుటుంబ సభ్యుల నుండి దివ్యాంగులను అకారణంగా విడదీయరాదని ప్రతి వికలాంగుడు ఓటు హక్కు కలిగి ఉంటాడని విద్యాసంస్థల్లో వివక్ష లేకుండా ప్రవేశాలు కల్పించడం అందరితో సమానంగా విద్య వినోదాత్మక అవకాశాలు కల్పించాలని భవనాలు ప్రాంగణం ఇతర వస్తువులన్నింటిని వైకల్యం గల పిల్లలకు అనవుగా అందుబాటులో ఉండునట్లు చూడాలని సంజ్ఞా భాష బ్రెయిలీ లిపిలో అర్హత గల వైకల్యం గల ఉపాధ్యాయులను నియమించాలని వయోజన విద్యనందించి వృత్తి శిక్షణ స్వయం ఉపాధి ఏర్పాటు చేసి వారికి తగిన పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు రుణ సదుపాయం ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని దివ్యాంగులకు కూడా క్రీడా ఉత్సవాలు నిర్వహించి వారికి భాగస్వామ్యం కల్పించాలని ఇతర సమస్య లేవైనా ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 14416 కు ఫోన్ చేసి రక్షణ పొందాలని,ఉచిత న్యాయ సహాయం,సలహాల కొరకు 15100 కు సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, పత్రికా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అతి సార వ్యాధిపై అవగాహన కార్యక్రమం

సోమవారం నాడు స్థానిక ఆసుపత్రి నందు అతిసారా వ్యాధి మాసోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సమావేశంలో డాక్టర్ ముకేశ్ మాట్లాడారు .స్టాప్ డయేరియా జూన్ 16వ తేదీ నుండి జూలై 31 వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని తెలిపారు.ముఖ్యంగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలలో అతిసారా వ్యాధి ద్వారా సంక్రమించే మరణాలను తగ్గించడమే లక్ష్యమని తెలిపారు. ఇది నీళ్ల ద్వారా సంక్రమించే వ్యాధి అని అపరిశుభ్ర పరిసరాలు కలుషితమైన నీటి వల్ల వ్యాధి వ్యాపిస్తుందని తెలిపారు ఎక్కువగా నీరు లవణాలను కోల్పోయిన వాళ్లను డిహైడ్రేషన్ అంటామని దీనివలన ఎలక్ట్రోలైట్స్ డిస్టర్బ్ అవుతాయని తెలిపారు.తిరిగి నీటిని లవణాలను ఓఆర్ఎస్ ద్వారా భర్తీ చేసి నివారించవచ్చని తెలిపారు. 24 గంటల్లో మూడు నాలుగు సార్లు నీళ్ల విరేచనాలు అవుతుంటే అతి సారావ్యాధిగా అనుమానించవచ్చు అని తెలిపారు.14 రోజులు అంతకన్నా ఎక్కువ రోజులు విరోచనాలు అవుతుంటే డిహైడ్రేషన్ మరియు పోషకాహార లోపము వల్ల అపాయం అని తెలిపారు.ఐదు సంవత్సరాల్లో పిల్లలు అతిసారం సాధారణమని తెలిపారు.సాధారణంగా నీళ్ల విరోచనాలు మూడు నాలుగు రోజులలో తగ్గుతుంది అని తగ్గకపోతే వైద్యుని సంప్రదించాలని తెలిపారు.తదనంతరము డాక్టర్ ఆంజనేయులు నాయక్ మరియు సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడారు.ఈ ఉద్ధృత అతి సారా వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి అతి సారా వ్యాధి అనుమానిత కేసులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు జింకుమాత్రలు పంపిణీ చేస్తారని తెలిపారు.మరియు అతి సారా వ్యాధి నివారణ పై తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకుఅవగాహన కల్పిస్తారని తెలిపారు.వ్యక్తిగత పరిశుభ్రత పాటించడము చేతుల పరిశుభ్రత పాటించడము ముఖ్యమని తెలిపారు.చిన్నపిల్లలకు రోటా వైరస్ వ్యాక్సిన్ ఇప్పించడం ద్వారా అతిసారా వ్యాధి నుండి రక్షణ పొందొచ్చని తెలిపారు.నోరు ఎండిపోవడం కళ్ళు గుంతలు పడి పీక్కు పోవడం చర్మంపొడారిపోవడం శరీరంలో నీటి శాతం తగ్గిపోవడం వ్యాధి లక్షణాలని తెలిపారు.సురక్షితమైన నీటిని అంటే కాచి చల్లార్చి వడపోసిన నీటిని మాత్రమే త్రాగాలని నీటి వనరులు కలుషితం కాకుండా కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ సరస్వతి ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక నగ్న వీడియోలు షేర్ చేసిన మైనర్ బాలుడు

**అదిలాబాద్ :** అదిలాబాద్ లో దారుణం జరిగింది. ఒక మైనర్ బాలుడు మరో మైనర్ బాలిక న్యూడ్ వీడియోలు రికార్డు చేసి స్నేహితులకు షేర్ చేసాడు. స్నేహం పేరుతో మాయ మాటలు చెప్పి, బాలికను బెదిరించి నగ్నంగా వీడియోలు రికార్డు చేసి ఇతరులకు పంపాడు. అదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల పరిధిలోని ఒక గ్రామానికి చెందిన బాలుడు సామాజిక మాధ్యమం ద్వారా ఒక బాలిక కు దగ్గరయ్యాడు. తనకు నగ్నంగా వీడియో కాల్ చేయాలని, లేకపోతే చాట్ మొత్తం ఆమె తల్లిదండ్రులకు చూపిస్తానని బాలికను బెదిరించాడు. దీంతో భయపడిన బాలిక నగ్నంగా వీడియో కాల్ చేయగా, వీడియో కాల్ రికార్డు చేసి తన స్నేహితులకు పంపాడు. గత కొంత కాలంగా శారీరికంగా, మానసికంగా వేధించడంతో బాలిక తల్లిదండ్రులకు విషయం చెప్పింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు, పోలీసులు ఇద్దరు మైనర్లు, వంశీకృష్ణ, పవర్ తరుణ్, గుండల్వార్ వరుణ్, కారడ్ సుధీర్, ముర్కుటే విఠల్, సాబ్లె బాలవంత్ సింగ్ అనే 8 మందిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

## శత్రువులతో కలిసి కూల్ డ్రింక్ తాగుతావా అంటూ.. భార్యను వేధించిన భర్త.

**హైదరాబాద్ :** ఖమ్మం జిల్లాలో చోటుచేసుకున్న ఈ ఘటన, వివాహ బంధాల్లో పెరుగుతున్న వేధింపులు.. వాటి దుష్పరిణామాలపై తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తోంది. పెళ్లైన కేవలం రెండు నెలల్లోనే.. నూతన జీవితంలోకి అడుగుపెట్టిన ఒక యువతి... భర్త, అతని కుటుంబ సభ్యుల వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడింది. కేపీహెచ్బీ ఎస్సై లింగం వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ విషాద ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, సాలె బంజరకు చెందిన మాలోతు శ్రీను, నాగమణి దంపతుల ఏకైక కుమార్తె 19 ఏళ్ల పూజిత. ఆమెకు ఏప్రిల్ 16న, ఇంటి సమీపంలో నివసించే జాటోతు శ్రీనివాస్‌తో వివాహం జరిగింది. శ్రీనివాస్ హైదరాబాద్‌లోని కేపీహెచ్బీ సర్వీస్ రోడ్డులో ఉన్న ఒక ప్రసిద్ధ జ్యువెలరీ షోరూంలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తూ, టెంపుల్ బస్‌స్టాప్ సమీపంలో నివాసం ఉంటున్నాడు.పూజిత జీవితంలో వివాదం చోటు చేసుకోవడానికి ఒక చిన్న వీడియో క్లిప్పింగ్ కారణమైంది.

## ప్రకృతిని పరిరక్షించేవి పాములు

-పాములను చంపకుండా అడవిలో వదలండి

-పాములతో మోసం చేసే వారిని నమ్మొద్దు

-రేంజ్ అధికారి వి.దేవరాజు



**నాగర్ కర్నూల్,(జూన్ 21 ప్రజా జ్యోతి** పాములు పరోక్షంగా మనిషికి ఎంతో సహకారాన్ని అందిస్థాయని వాటిని చంపడం కన్నా జన వాసాలకు దూరంగా అడవిలో పంపడం మేలని రెంజ్ అధికారి వి.దేవరాజు అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలని శివారు ప్రాంతంలో రెడ్ స్యాడ్ పాము (రెండు తలల పాము ) సంచరిస్తున్న సమాచారం తెలుసుకొని రేంజ్ ఆఫీసర్ ఆదేశాలమేరకు స్నేక్ క్యాచర్ సెక్షన్ అధికారి ఉడతనోలు చంటి ఆధ్వర్యంలో వంశి, నవీన్ సహకారంతో పట్టుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రెండుతలల పాములకు సంబంధించిన ఆసక్తికర విషయాలు చంటి తెలియజేశారు.ఈ పామును అడ్డుపెట్టుకొని కొందరు అమాయకులను ఆసరాగా చేసుకుని డబ్బు తీసుకొని అమ్ముతుంటారని,ఈ పాము ఇంట్లో ఉంటే డబ్బు బంగారం సిద్ధిస్తుందని నమ్మబలికి వారికి అంటగడతారని,ఈ పాము బంగారం నిధి ఎక్కడ ఉందో దారి చూపిస్తుందని అమాయకులను నమ్మించి రెడ్ సాండ్ పామును అమ్ముతారు.వాస్తవానికి పాముకు రెండు తలలు ఉండవని స్పష్టం చేశారు.రెడ్ స్యాండ్ పాము తనను తాను కాపాడుకోవడం కోసం తలను దాచిపెట్టి తోకను పైకి ఎత్తి పక్షుల నుండి రక్షణ పొందుతుందని దానివల్ల తోక చివరి భాగము పక్షులు దాడి చేసి పోవడం వల్ల తోక భాగం లావుగా ఉండి తలలాగా కనిపిస్తుందన్నారు. అడవి జంతువులను వేటాడి చంపడం నేరమని అలా చేసిన వారిపై శాఖ పరమైన శిక్షలు ఉంటాయని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు అందోళన

**ఖమ్మం :** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇలాకాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు రాస్తారోకో చకు దిగారు. ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం..దొంగల రాజ్యం దోపిడి రాజ్యం.. అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరుగుతున్నాయని, ఇంతకముందు ఇల్లు ఉన్నవారికే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారని ఆగ్రహంతో ఖమ్మం-వరంగల్ రహదారిపై లబ్ధిదారులు బైటాయించారు. ధర్నా అనంతరం ఎండిఓ కార్యాలయానికి ర్యాలీగా చేరుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వట్లేదని, బోగస్ కమిటీలు రద్దు చేయాలని ఎండిఓను నిలదీసారు.

## నీళ్ల కోసం ఖాళీ బిందెలతో భారీగా నిరసన

**కౌతాళం :** గత 12. 14 రోజుల నుంచి నీళ్ళు లేక విలవిల లాడిపోతున్నామని ఎన్నోసార్లు సచివాలయం కెళ్ళి ఫిర్యాదు చేశామని అయినా అప్పటికి మాత్రమే చేస్తాం చూస్తాం అన్నారు తప్ప గత 14 రోజుల నుంచి నీళ్లు అందించలేకపోయారని అందుకే బిస్మిల్లా సర్కిల్లో ఖాళీ బిందెలతో కుర్చీలు కూర్చుని నిరసన తెలుపుతున్నామని 15 వార్డు కాలనీవాసులు వారి ఆవేదన తెలిపారు.

# పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహికులు దరఖాస్తులు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి, జూన్ 23 (ప్రజా జ్యోతి):** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహికులు దరఖాస్తు చేసుకుంటే నిబంధనల పరకారం అన్ని పరిశీలించి టి.జి. ఐపాస్ ద్వారా సత్వర అనుమతులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టి.జి.ఐపాస్ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఔత్సాహికులు చేసుకున్న దరఖాస్తులను పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, విద్యుత్ శాఖ, పరిశ్రమల శాఖ, టౌన్ ప్లానింగ్, లేబర్ డిపార్ట్మెంట్ వంటి శాఖలు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ జారి చేయాల్సి ఉంటుందని, వాటిని స్క్రూటినీ చేసి నిబంధనలకు అనుగుణంగా ఉంటే వెంటనే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ జారి చేయాలన్నారు. అన్ని పరిశీలించాక జిల్లా స్థాయి టి.జి. ఐపాస్ ద్వారా అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎవరైనా రైస్ మిల్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకుంటే మాత్రం సివిల్ సప్లై అధికారి నుండి సైతం నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలని సూచించారు. ఈ రోజు జరిగిన సమావేశంలో 24 దరఖాస్తులను పరిశీలించి 18 దరఖాస్తులు ఆమోదం తెలిపి 4 తిరస్కరించారు. మరో రెండు దరఖాస్తులను పరిశీలనలో పెట్టుకోవడం జరిగింది. ఇప్పటికే మంజూరు పొంది పరిశ్రమలు ఏర్పాటు చేసిన 7 ఎస్సీ లబ్ధిదారులకు, 12 ఎస్టీ లబ్ధిదారులకు, ఒక పి.హెచ్ సి లబ్ధిదారునికి టి.ప్రైడ్ పాలసీ సబ్సిడీకి ఆమోదం తెలిపారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జి.యం ఇండస్ట్రీస్ జ్యోతి, ఆర్డీఓ సుబ్రమణ్యం , పిడి టి ఆర్ డి ఓ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికై ప్రజావాణి

**ప్రజావాణి కార్యక్రమానికి 72 పిర్యాదులు,**

**ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ జూన్ 23 ( ప్రజా జ్యోతి ప్రతినిధి)** ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి నిర్వహిస్తున్నామని, ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, తో కలిసి జిల్లా కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 72 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధఅధికారులు, తహసీల్దర్లు, ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు ప్రోత్సాహకం



**మల్దకల్ జూన్ 23(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరిగిన మండల స్థాయి పదవ తరగతి టాపర్లకు జరిగిన సన్మాన కార్యక్రమం నందు విద్యాభిలాషి శేషంపల్లి నరసింహులు మాట్లాడుతూ,తాను ఉన్నత చదువులు చదువుకోలేదని,విద్యార్థిని విద్యార్థులు తమ చదువులను పదవ తరగతితో ఆపకుండా ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు.అందుకొరకే 10వ,తరగతిలో మండల మండల స్థాయి టాపర్ లకు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ప్రోత్సాహక బహుమతులు ఇస్తున్నానని,ఈ ప్రోత్సాహక నగదును విద్యార్థులు తమ ఉన్నత చదువులకు ఉపయోగించుకోవాలని కోరారు.అలాగే విద్యాప్రదాత శేషంపల్లి నర్సింహులు చేతులమీదుగా పదవ తరగతి మండల స్థాయి టాపర్లకు రు.30000ల నగదు పారితోషకాలు పంపిణీ చేయడం ప్రధానోపాధ్యాయులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సురేష్ మాట్లాడుతూ,విద్యార్థులను నగదు పారితోషికం అందజేసి వారి తదుపరి చదువులకు ప్రోత్సహిస్తున్న శేషంపల్లి నర్సింహులుని పాఠశాల తరపున ఘనంగా సన్మానించడం జరిగింది.మల్దకల్ మండల టాపర్ అఖిల్,సాయి కిరణ్ రెడ్డి లకు మొదటి బహుమతి 5వేల రూపాయలు చొప్పున, రెండో బహుమతి శివ,ఎల్లా రవిలకు 4వేల చొప్పున, మూడో బహుమతి అరుణ్ కుమార్,శివ ప్రసాద్, అభిషేక్, సానియా బేగం లకు రు.3000 లో చొప్పున అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నరేష్ , రమేష్, మహేష్, రేణుక, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ బాలరాజు, రిటైర్డ్ హెల్త్ ఆఫీసర్ నారాయణ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, రాజేశ్వర్ రెడ్డి,భరత్ తదితరులు పాల్గొన్నారు.


# పోలీస్ ప్రజావాణిలో 09 ఫిర్యాదులు

**ఇంచార్జ్ అదనపు ఎస్పీ ఉమామహేశ్వర రావు**



**వనపర్తి ప్రతినిధి, జూన్ 23 (ప్రజా జ్యోతి):** ప్రతి సోమవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 09 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా డిసిఆర్బి డిఎస్పీ, ఇంచార్జ్ అదనపు ఎస్పీ, ఉమామహేశ్వర రావుకి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ ఇన్చార్జ్ అదనపు ఎస్పీ స్పందించి అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే భరోసాను కలిగించే విధంగా డిసిఆర్బి డిఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజావాణిలో మొత్తం 09 ఫిర్యాదులు వచ్చాయని భూ తగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు 05, భార్యభర్తల ఫిర్యాదులు 02, పరస్పర గొడవల ఫిర్యాదులు 02 వచ్చాయని తెలిపారు.

# నారాయణపేటలో శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్



**నారాయణపేట నియోజకవర్గ ప్రతినిధి 23 జూన్ (ప్రజా జ్యోతి)** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ ను పురస్కరించుకొని నారాయణపేట జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు నాగు రావు నామాజీ మాట్లాడుతూ అయినటువంటి "ఏక్ దేశ్ మే ధో ప్రధాన్ దో నిషాన్ తో విధాన్ " ను వ్యతిరేకిస్తూ నాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజీనామా చేసి జనసంఘ్ ను స్థాపించడం జరిగింది. తర్వాత అప్పటి కాంగ్రెస్ ప్రధాని నెహ్రూ దేశవిచ్ఛిన్న ధోరణిని ఎండగడుతూ కాశ్మీర్ ను పాకిస్తాన్లో కలిపే కుట్రలను దేశ ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తూ ప్రజలను చైతన్యపరిచే దూకుడును జీర్ణించుకోలేక డాక్టర్ శ్యా మప్రసాద్ ముఖర్జీని అరెస్టు చేసి జైల్లోనే వారు చనిపోవడానికి కారణం అయినారు. మనందరికీ దర్శప్రాయుడైనటువంటి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ ప్రతి ఒక్కరూ తెలుసుకొని వారి ఆశయాలను సాధించే విధంగా కృషి చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి మార్గదర్శనం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే సత్య యాదవ్, రఘురామయ్య గౌడ్, టౌన్ బిల్డర్, గోపాల్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్, మండల అధ్యక్షులు జ్యోతి సాయిబన్న, మణి శంకర్ మరియు పట్టణ కమిటీ యువమోర్చ నాయకులు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరూ ఇళ్ళు నిర్మాణాన్ని త్వరగా నిర్మించాలి





: జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల జూన్23(ప్రజాజ్యోతి డివిజన్):ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ అన్నారు. సోమవారం ధరూర్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉత్తర్వులు పంపిణీ కార్యక్రమంలో గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తో కలిసి పాల్గొని,లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అనేక పథకాలు చేపట్టిందని పేర్కొన్నారు.ఇల్లు లేని ప్రతి కుటుంబానికి స్వంత గృహం కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇందిరమ్మ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గానికి మంజూరైన 3,500 ఇళ్లలో ధరూర్ మండలానికి తొలి విడతలో 830 ఇండ్లు కేటాయించామని తెలిపారు.ఇండ్ల నిర్మాణ ప్రక్రియ పూర్తిగా డిజిటల్ పద్ధతుల్లో జరుగుతోందని,లబ్ధిదారుల స్థలాలపై గూగుల్ మ్యాప్,ఫోటోలు,రికార్డుల ఆధారంగా భూమి ధృవీకరణ జరిగిందని తెలిపారు.నిర్మాణం ప్రారంభం నుండి ప్రతి దశను ప్రభుత్వ యాప్‌లలో నమోదు చేస్తూ,బేస్మెంట్ పూర్తి అయిన తర్వాత దశల వారీగా రూ.5 లక్షల వరకు నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి మంజూరు చేయబడుతోందని వివరించారు.ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఇల్లు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని అన్నారు.6 నెలల్లోగా ఇళ్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.రెండో విడత ఇండ్ల మంజూరు త్వరలో జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా,రేషన్ కార్డులు,సన్న బియ్యం వంటి పథకాలు అన్నీ ప్రజల అవసరాలను పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు వస్తోందని అన్నారు.ఈ సందర్భంగా గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం ప్రత్యేక కృషి చేస్తున్నామని,ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రతీ ఇంటికీ చేరుతున్నాయని అన్నారు.ప్రతి పేదవారి సొంతింటి కలను ఇందిరమ్మ పథకం సాకారం చేస్తోందని తెలిపారు.గద్వాల్ నియోజకవర్గానికి మంజూరు చేసిన 3500 ఇందిరమ్మ ఇళ్లలో 830 ఇళ్లు ధరూర్ మండలానికే కేటాయించడం గర్వకారణమని పేర్కొన్నారు.ప్రతి రూపాయి నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి జమ అవుతున్నందున,ఎలాంటి మధ్యవర్తిత్వానికి అవకాశం లేకుండా పారదర్శకంగా పథకం అమలవుతోందని తెలిపారు.అర్హులైన లబ్ధిదారులకు అన్ని సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు.గతంలో ప్రజలు త్రాగునీరు,సాగునీరు కొరతతో తీవ్రంగా ఇబ్బంది పడ్డారని,చాలామంది వలసల బాట పట్టిన పరిస్థితి నుండి నేటి అభివృద్ధి దిశగా పయనిస్తున్నామని తెలిపారు. నెట్టెంపాడు ప్రాజెక్టుతో సాగునీరు అందుబాటులోకి రావడం ద్వారా ప్రజలు తమ భూముల్లోనే పంటలు పండించగలుగుతున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ?5000 నుంచి ?6000కు పెంచి భరోసానిచ్చింది తెలిపారు. మహిళలకు భారం తగ్గించేందుకు ప్రభుత్వం రూ.200 వరకు ఉచిత విద్యుత్,అలాగే తెలంగాణలో ఎక్కడికైనా ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం అందించిందని తెలిపారు.గతంలో పిల్లలు చదువు కొనసాగించలేని పరిస్థితిలో ఉండగా,ఇప్పుడు ధరూర్ మండలంలో పదవ తరగతి నుండి డిగ్రీ వరకు విద్యా అవకాశాలు కలగడంతో, విద్యార్థులు,మహిళలు స్థానికంగానే ఉన్నత విద్యను కొనసాగించే అవకాశం పొందుతున్నారని అన్నారు.గ్రామాల్లో అన్ని మౌలిక వసతుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వంతో కలిసి తమ వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గద్వాల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్ల హనుమంతు,స్థానిక ప్రజా ప్రతినిధులు,లబ్ధిదారులు, ప్రజలు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

పిల్లలు చెడు వ్యసనాల బారిన పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే:సీఐ రామ్ లాల్



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 23 (ప్రజా జ్యోతి):** నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా వాటికి దూరంగా ఉండేలా జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అని మక్తల్ సీఐ రామ్ లాల్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు దూరంగా ఉండాలని,చెడు వ్యసనాలకు అలవాటు పడరాదని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మక్తల్ సీఐ రాంలాల్ రాథోడ్ మాట్లాడుతూ సరదా కోసం మొదలైన అలవాటు మత్తులోకి నెడుతోందని, గతంలో సిగరెట్, మద్యంతో సరిపెట్టుకునే యువత ఇప్పుడు నిషా కోసం గంజాయి, మాదకద్రవ్యాల బారినపడి మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత మాధకద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల బానిసలై విముక్తిపొందిన వారితో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను గురించి తెలియజేసినట్లైతే , యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించవచ్చన్నారు. ఎవరైనా చెడు వ్యసనాలకి మారినట్లయితే తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908, డయల్ 100 కానీ మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, లెక్చరర్స్,విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ భూములను కాపాడండి

: మిట్టమీది బాలరాజు



మహబూబ్ నగర్ జూన్ 23 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) ఎస్సీ కార్పొరేషన్ భూములను కాపాడండి అని సోమ వారం ప్రజావాణి లో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి మిట్టమీది బాలరాజు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం మహబూబ్ నగర్ అర్బన్ మండలంలోని లక్ష్మీనగర్ కాలనీలో సర్వే నం. 247లో అనధికారికంగా కేటాయించిన భూమిని రద్దు చేసి, జరుగుతున్న నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని ఫిర్యాదు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కాస్ట్ అభివృద్ధి సంస్థ కోసం ప్రత్యేకంగా కేటాయించిన భూమిపై జరిగిన అక్రమ కేటాయింపు మరియు అనధికారిక నిర్మాణం పనులు జరుగుతున్నాయని 1989 సంవత్సరంలో, జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో ప్రొసీడింగ్ నెం. బి6/6261/88, తేదీ: 21-05-1989 ప్రకారం, సర్వే నంబర్లు 247, 250 లో ఉన్న 5 ఎకరాలు 30 గుంటల భూమిని షెడ్యూల్డ్ కాస్ట్ లబ్ధిదారుల అభివృద్ధి కోసం ఎస్సీ డీడీ కి కు కేటాయించారని అయితే, 1991 సంవత్సరంలో, పట్టణ తహసీల్దార్ ఆయా భూములను ప్రతిసె. గజానికి రూ. 30/- చొప్పున విలువగా తీసుకొని పత్రిక విలేకరులు, మాజీ సైనికులు మరియు రెవెన్యూ ఉద్యోగులు కు తదనంతరంగా కేటాయించారన్నారు. ఆ క్రమంలో మహ్మద్ గులాం మసూద్ అనే వ్యక్తి సర్వే నం. 247లో 300 చదరపు గజాల భూమిని పొందారు. వారు పట్టణ రెవెన్యూ కార్యాలయంలో టైపిస్ట్‌గా పనిచేశారని, అయితే, గులాం మసూద్ అప్పటికే డాకుమెంట్ నెం. 1456/1988 ద్వారా తాలూకా రెవెన్యూ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ద్వారా సర్వే నం. 211/1, యెనుగొండలో 200 చదరపు గజాల ప్లాట్ నం. 64ని పొందినట్లు రికార్డుల్లో ఉందని, ఒకే వ్యక్తికి రెండు సార్లు ప్రభుత్వ భూమి కేటాయించడాన్ని ప్రభుత్వ నిబంధనలు స్పష్టంగా నిషేధిస్తుండగ కొంత మంది అధికారులు ఇట్టి విషయంలో లోపాయకారి ఒప్పందం మేరకు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు, ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు షోకాజ్ నోటీసు జారీ చేసినప్పటికీ, సదరు ఇంటి నిర్మాణం పనులు నిలిపివేత లేకుండా యదేచ్ఛగా నిర్మాణం కొనసాగుతోంది కావున ఇట్టి విషయంపై తగిన విచారణ చేపట్టి అక్రమ నిర్మాణాలను తొలగించి కార్పొరేషన్ భూములను కాపాడే తిరిగి కార్పొరేషన్ కు ఆ భూముల చెందేలా ఆదేశాలు జారీ చేయవలసిందిగా బాలరాజ్ కోరారు. అంతేకాకుండా ఫిర్యాదులో 1991లో గులాం మసూద్ గారికి సర్వే నం. 247లో చేసిన అక్రమ భూ కేటాయింపును తక్షణం రద్దు చేయడం తో పాటు ప్రారంభ దశలో ఉన్న అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని, . ఆ భూమిని మళ్లీ షెడ్యూల్డ్ కాస్ట్ అభివృద్ధి సంస్థ కి అప్పగించి, దళితుల అభ్యున్నతి కోసం తగిన విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ ఇచ్చిన షోకాజ్ నోటీసును ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తోపాటు, ఇట్టి భూములపై ఎలా అక్రమ కేటాయింపులు జరిగాయో, ఎలా ఆక్రమణలు జరిగాయో పూర్వాపరాల విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 24 ఫిర్యాదులు స్వీకరణ

:జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు




**గద్వాల జూన్ 23(ప్రజాజ్యోతి ప్రతినిధి):**ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు స్వీకరించి బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో డి.ఎస్పీ,సర్కిల్ అధికారుల సమక్షంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 24 ఫిర్యాదులు స్వీకరించి,ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా,ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని,పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు,ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.సోమవారం వచ్చిన పిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి 15 ఫిర్యాదులు,ప్లాట్స్ ఆక్రమణకు సంబంధించి-02, గొడవలకు సంబంధించి-02, వేధింపులకు సంబందించి-02, ఇతర అంశాలకు సంబంధించి-03 ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు.

# సామ్రాజ్యవాద ఆధిపత్యం కోసమే అమెరికా దాడి

హసిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్
డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్




**నారాయణపేట నియోజకవర్గ ప్రతినిధి 23 జూన్ (ప్రజా జ్యోతి):** సామ్రాజ్యాల ఆధిపత్యం కోసమే అమెరికా దాడులు అని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఇరాన్ పై, అమెరికా దాడులను నిరాశిస్తూ, నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి కె. కాశీనాథ్ హాజరై మాట్లాడుతూ ఈ నెల 19న ఒక ప్రకటన చేస్తూ ఇరాన్ ఓ పద్ధతి ప్రకారం అణ్వాయుధాన్ని తయారు చేస్తోందని చెప్పడానికి తమ వద్ద ఎలాంటి ఆధారం లేదని తెలిపారు. ఇరాన్ అణ్వాయుధాన్ని తయారు చేస్తోందని నిర్ధారణకు రావడానికి తమ వద్ద నిర్దిష్ట ఆధారమేదీ లేదని అమెరికా ఇంటెలిజెన్స్ సంస్థలు కూడా అంగీకరించాయి. ఆదీకాక అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై (ఎన్పీటీ) ఇరాన్ సైతం సంతకం చేసింది. వాస్తవాలు ఇలా ఉండగా ఈ నెల 12న ఇరాన్పై ఇజ్రాయిల్ దాడి ప్రారంభించింది. ఇరాన్, అమెరికా మధ్య చర్చలు జరగకుండా అడ్డుకునేందుకు ఇజ్రాయిల్ ఈ దాడులు జరుపుతోంది. ఇప్పుడు అమెరికా కూడా ఈ "దుందుడుకు చర్యలో ఇజ్రాయిల్ తో చేతులు కలిపింది. 'దౌత్య చర్చలకు రెండు వారాల సమయం ఇస్తున్నానని ప్రకటించి కూడా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దాడులు జరిపారు. అమెరికా, ఇజ్రాయిల్ దేశాలకు తమ ఇంటెలిజెన్స్ అంచనాలు, దౌత్య ప్రక్రియలపై పెద్దగా గౌరవం లేదని దీనివల్ల అర్థమవుతోంది. ఇరాన్ పైన, మొత్తంగా దక్షిణాసియా ప్రాంతం పైన యుద్ధాన్ని రుద్దాలని అవి భావించాయి. ఇరాన్ను ధ్వంసం చేయడం, పశ్చిమాసియాపై సామ్రాజ్యవాద ఆధిపత్యం చెలాయించడం, అంతర్జాతీయంగా వనరుల ప్రవాహంపై పెత్తనం చెలాయించడమే దీని వెనుక ఉన్న వాస్తవ ఉద్దేశం. సైనిక, పారిశ్రామిక ప్రయోజనాల కోసమే ఈ దాడి జరిగింది' అని వామపక్ష పార్టీలు ప్రకటనలో వివరించాయి. ఇరాన్పై బంకర్ విధ్వంసక బాంబులు వేసేందుకు అమెరికా బీ-2 రహస్య బాంబర్లను మోహరించింది. ఇరాక్ దురాక్రమణ సమయంలో కూడా అమెరికా ఇలాగే ధృవీకరించుకోని వాదనలు చేసింది. అవి తప్పని ఆ తర్వాత తేలింది. రెండో ప్రపంచ యుద్ధం చివరలో చర్చలకు జపాన్ సిద్ధపడినప్పటికి ఇప్పటి వరకూ అణ్వాయుధాలను ఉపయోగించిన ఏకైక దేశం అమెరికాయే ఇప్పుడు ఆ దేశమే అణ్వాయుధ ముప్పు గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. ఏ విధంగా చూసినప్పటికీ అమెరికా దాడి ఘర్షణలను తీవ్రతరం చేస్తుంది.. అంతర్జాతీయ శాంతి పైన, సాధారణ ప్రజల జీవనోపాధి మీద వినాశకరమైన ప్రభావం పడుతుంది. ముఖ్యంగా చమురు దిగుమతుల కోసం, వలస కార్మికులకు అవకాశాల కోసం పశ్చిమాసియా పై ఎక్కువగా ఆధారపడుతున్న భారత్ వంటి దేశాలపై ఈ ప్రభావం మరింత అధికంగా ఉంటుంది. ఇప్పటికే బాగా ఇబ్బంది పడుతున్న కార్మికవర్గం ఈ యుద్ధం కారణంగా ఆర్థికంగా మరింత దెబ్బతింటుంది' అని వామపక్షాల ప్రకటన తెలిపింది.భారత ప్రభుత్వం వెంటనే అమెరిక ఇజ్రాయిల్ అనుకూల విదేశాంగ విధాన వైఖరిని విడనాడి యుద్ధా న్ని ఆపడానికి అంతర్జాతీయంగా జరుగుతున్న ప్రయత్నాలలో భాగస్వామిగా కావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ డివిజన్ నాయకులు బి.నరసింహ, ఎస్. సాయికుమార్ , ఏ.నరసింహ , కృష్ణ ,నరసింహ, రామచందర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ లో ఎస్ బీ ఐ ద్వారా ఏర్పాటు చేసిన వాటర్ కూలర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**లమహబూబ్ నగర్ జూన్ 23 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** భారతీయ స్టేట్ బ్యాంక్ కలెక్టరేట్ శాఖ వారి సీ ఎస్ ఆర్ నిధులతో మహబూబ్ నగర్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాటర్ కూలర్ ను సోమవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రారంభించారు. ఈ వాటర్ కూలర్ ద్వారా జిల్లాలోని దూర ప్రాంతాల నుండి కలెక్టర్ కార్యాలయానికి వివిధ పనులు కొరకు వచ్చే ప్రజలకు ఉపయోగకరం గా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎల్.డి.ఎం. కల్వ భాస్కర్, ,చీఫ్ మేనేజర్ సేల్స్ ఎస్.బి. ఐ రీజియనల్ కార్యాలయం బాల సుబ్రహ్మణ్యం, చీఫ్ మేనేజర్ పి.జి.ఎన్.శర్మ, ఎస్ బీఐ కలెక్టరేట్ బ్రాంచ్ మేనేజర్ సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలు విజయవంతం చేయాలి

:జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు




**గద్వాల జూన్23(ప్రజాజ్యోతి డివిజన్):**సోమవారం ఐడీఓసీ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు దివ్యాంగులు వయోవద్ధుల శాఖ, ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దినోత్సవం వారోత్సవాలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మత్తు పదార్థాల నియంత్రణ కోసం అన్ని శాఖల సమన్వయంతో కలిసికట్టుగా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వినియోగం వలన మానసిక, శారీరక అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని,ఇది యువత భవిష్యత్తును క్షీణింపజేస్తుందని పేర్కొన్నారు.ఈ సంక్షోభాన్ని పకడ్బందీగా అరికట్టాల్సిన అవసరం ఉందని, మాదకద్రవ్యాల కళాశాలలు,గ్రామ పంచాయతీలలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అలాగే మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు తెలియజేయాలని, ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే టోల్ ఫ్రీ నంబర్లు 14446,100,1908 కు సమాచారం ఇవ్వాలని సూచించారు.అనంతరం "మాదకద్రవ్యాలను నిరాకరించండి"అనే సందేశంతో కూడిన పోస్టర్ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని డి సునంద, సిఐ నాగేశ్వరరావు,నోడల్ అధికారి హృదయ రాజు,కళాశాల ప్రిన్సిపాల్ విద్యాశాఖ సిబ్బంది మరియు వైద్యశాఖ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

:మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్.

గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు దూరంగా ఉండాలి

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్23:యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మధుర ఎస్ఐ విజయ్ కుమార్ అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కారించుకొని మద్దూర్ పట్టణంలోని జడ్ పి ఎచ్ ఎస్ విద్యార్థులకు గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు అలవాటు పడరాదని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... సరదా కోసం మొదలైన అలవాటు.. మత్తులోకి నెడుతోందని, గతంలో సిగరెట్, మద్యంతో సరిపెట్టుకునే యువత.. ఇప్పుడు నిషా కోసం గంజాయి, మాదకద్రవ్యాల బారినపడి మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని అన్నారు.గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత మాధకద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మాదకద్రవ్యాల బానిసలై



విముక్తిపొందిన వారితో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను గురించి తెలియజేసినట్లైతే , యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించవచ్చన్నారు.ఎవరైనా చెడు వ్యసనాలకి మారినట్లయితే తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో (టీజీ ఎ యన్ బి) టోల్ ఫ్రీ నెంబర్ 1908, డయల్ 100 కానీ మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దాం

శ్యాం ప్రసాద్ సిద్ధాంతాన్ని ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్నారు

నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు

**నాగర్ కర్నూల్ జూన్ 23 ( ప్రజా జ్యోతి ప్రతినిధి)**డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ సిద్ధాంతాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు అన్నారు. సోమవారంఅమ్రాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అమ్రాబాద్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా అమ్రాబాద్ కొత్త బస్టాండ్ ఆవరణలో చెట్లు నాటి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారతీయ రాజకీయాలలో ఒక అసాధారణ వ్యక్తి, ఆయన జీవితం, త్యాగం ఇప్పటికీ దేశభక్తికి, జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలుస్తాయి. భారతీయ జనసంఘ్ స్థాపన, లక్ష్యాలు దేశ సమగ్రతకు, ఐక్యతకు భంగం కలిగించే విధానాలకు వ్యతిరేకంగా 1951లో భారతీయ జనసంఘ్ పార్టీని స్థాపించారు. ఈ పార్టీ లక్ష్యం ఒక దేశంలో ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాని, ఒకే జెండా(ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ చలేగా) అనే నినాదంతో భారతదేశ సమైక్యతను బలోపేతం చేయడం. జమ్మూ కాశ్మీర్కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేయాలని ఆయన గట్టిగా



డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలు అధికారంలో ఉన్న వారి విధానాలను వ్యతిరేకించి, దేశ ప్రయోజనాల కోసం రాజీపడకుండా పోరాడిన ఒక బలమైన ప్రజాస్వామ్య నాయకుడు వారు కలలుగన్న జమ్ము కాశ్మీర్ ఆర్టికల్ 370 ని భారత ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేసి వారి యొక్క ఆశయ సాధనలో నడవడం జరుగుతుందని కొనియాడినారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గోలి రాజు కొయ్యల మల్లేష్ మాదిగ నోముల చంద్రయ్య గౌడ్ నోముల శంకర్ గౌడ్, పగిడి పాల అనిల్, నోముల రాజు గౌడ్, ఎర్ర గిన్నెల వెంకటేష్ చారి ,ఉప్పల పరమేష్ , నోముల రమేష్ గౌడ్, వెంకన్న నోముల శంకర్ గౌడ్, జెల్ల శివ జంపుల క్రాంతి, నోముల వెంకటేష్, నారాయణ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ప్రజలలో నమ్మకాన్ని పెంపొందించే దిశగా ప్రజావాణి కార్యక్రమం

జిల్లా ఎస్పీ డి. జానకి

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 23:** ప్రజల నమ్మకాన్ని పెంపొందించే దిశగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ డి. జానకి అన్నారు. సోమవారం నాడు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మొత్తం15 ఫిర్యాదులను స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించి ఫిర్యాదులకు సంబంధించిన వాటిని తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ఐలకు సీఐలతో



నేరుగా ఫోన్లో మాట్లాడి సమస్యల స్థితిగతులను తెలుసుకొని పరిష్కారానికి మార్గం చూపాలని ఆమె తెలిపారు. జిల్లా ప్రజలు ఎటువంటి భయం లేకుండా మూడో వ్యక్తి మధ్యవర్తిత్వం లేకుండా పైరవీలకు లోనవకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని అన్నారు.పోలీస్ లు ప్రజలకు మరింత దగ్గరై, న్యాయపరమైన సేవలను అందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో తాము ప్రతిసారీ ముందుండాలన్న లక్ష్యంతో జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తోందని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుదారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షుని సస్పెండ్

వివాహేతర సంబంధమే కారణమా..?

**అడ్డాకుల. జూన్ 23 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ అడ్డాకుల మండలం యువత అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డిని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు మండల అధ్యక్షులు తోట శ్రీహరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడంతో పాటు పార్టీ ప్రతిష్ట దిగజారే విధంగా ప్రవర్తించడంతో పార్టీ నుండి ఎమ్మెల్యే సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఇకపై కాంగ్రెస్ పార్టీకి, శరత్ కుమార్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. వివాహేతర సంభంధమే కారణమా.... శరత్ కుమార్ రెడ్డి సస్పెన్షన్ వెనుక వివాహేతర సంబంధమే కారణమని గ్రామంలో పలువురు చర్చించుకుంటున్నారు. ఒక వివాహితతో అక్రమ సంబంధం కొనసాగిస్తూ ఇటీవల పట్టుబడటంతో అడ్డాకుల మండల కేంద్రంలోని సంత బజారులో ఉన్న శరత్ కుమార్ రెడ్డి ఇంటి దగ్గర వివాహిత కుటుంబ సభ్యులు, పెద్ద గొడవ సృష్టించారు. దీంతో పోలీసులు గొడవ నివారించడానికి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ విషయం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు తెలియజేయడంతో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శరత్ కుమార్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లుగా తెలిసింది.

# మొక్కలు నాటిన బిజెపి నాయకులు



**జడ్చర్ల జూన్ 23 (ప్రజా జ్యోతి)** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం రోజు నియోజకవర్గం లోని నవాబుపేట మండల పరిధిలోని కాకర్లపహాడ్ గ్రామంలో బిజెపి నాయకులు పలు రకాల మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బాలా త్రిపుర సుందరి,పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ, నాయకులు యాదయ్య, శ్రీను, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని పాఠశాల ఆవరణలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విక్రం తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్య సంస్థలో 25 రిజర్వేషన్ కల్పించాలి




నారాయణపేట నియోజకవర్గ ప్రతినిధి 23 జూన్ (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా ప్రైవేట్ విద్య సంస్థల్లో 2009 విద్య హక్కు చట్టం ప్రకారం నిరుపేదలైన బీసీ ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులకు 25 రిజర్వేషన్లు ఈ విద్య సంవత్సరం 2025-2026 లోనే అమలుపరిచేలా చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా సబ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, నారాయణపేట జిల్లా విద్యాధికారి డి ఇ ఓ గోవిందరాజు కు ధర్మ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా కమిటీ తరఫున వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ గువ్వల శివరాజ్,వేణు మహారాజ్, అంజి, నరసింహా, గోవింద్ మహారాజ్ గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి






: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

- ప్రజావాణికి 156 ఫిర్యాదులు

**మహబూబ్ నగర్ జూన్ 23 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 156 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావులకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలు,ప్రభుత్వ పాఠశాలలు,హాస్టళ్లు తనిఖీ చేయాలి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలి ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశం లో కలెక్టర్ విద్య,సీజనల్ వ్యాధులపై సమీక్షించారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీ.డి..ఓ లు ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ లు,ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను గురుకుల పాఠశాలలను తనిఖీ లు చేపట్టాలని ఆదేశించారు . ఎటువంటి ఫిర్యాదు లు రాకుండా నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మెనూ ప్రకారం వారికి భోజనం అందిస్తున్నారా లేదా తనిఖీ చేయాలని, తాజా కూరగాయలు మాత్రమే ఉపయోగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత, వంటశాల, స్టోర్ రూమ్ శు భ్రంగా ఉన్నాయా లేవా అని స్పెషల్ ఆఫీసర్లు తనిఖీ చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మెనూ పాటించాలని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్ ల్యాబ్ లను 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేయడం జరిగిందని, ఎ.ఐ కంప్యూటర్ ల్యాబ్స్ ను వినియోగించేందుకు ప్రత్యేకమైన దృష్టి సారించాలని తెలిపారు. ఈ నెల ఆఖరి వరకు సంసిద్ధత లో బాగంగా విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ అక్షరమాల, గణిత భావనలు గుణింతాలు, వంటివి నేర్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో నాణ్యమైన గుడ్లను మాత్రమే తీసుకోవాలని, చిన్నవి, పాడైపోయినవి తీసుకోరాదని జిల్లా కలెక్టర్ అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని చర్యలు తీసుకోవాలి వర్షాకాలం లో దోమ కాటు ద్వారా వచ్చే డెంగ్యూమలేరియా,చికెన్ గున్యా,మెదడు వాపు వ్యాధులు రాకుండా అధికారులు అన్ని జాగ్రత్త లు తీసుకోవాలని,ముఖ్యంగా డెంగ్యూ కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,డెంగ్యూ కేసులు రిపోర్ట్ అయితే చికిత్స ప్రోటోకాల్ పాటించాలని అన్నారు. డ్రైనేజీలు, ఓపెన్ ప్లాట్లలో చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, డ్రైన్లలో ఎక్కడ నీళ్ళు ఆగకుండా చూడాలని, నీళ్లలో బ్లీచింగ్ పౌడర్ వేయాలని, గత సంవత్సరం జిల్లాలో డెంగ్యూ వ్యాధి పై ఎక్కువ కేసులు నమోదయాయని ఈ సంవత్సరం అలా కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, దోమలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ వ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ లు, జిల్లా పంచాయతీ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్ రెడ్డి, డి.ఆర్.డి.ఓ. నరసింహులు, మున్సిపల్ కమిషనర్,ఆర్.డి. ఓ నవీన్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భారత సేవాశ్రమ సంఘం సేవలు ప్రశ సనీయం

: మహబూబ్ నగర్ యం.పి. డి. కె.అరుణ




మహబూబ్ నగర్ జూన్ 23 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) పేదల సంక్షేమానికి భారత సేవాశ్రమ సంఘం అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి.కె.అరుణ అన్నారు. భారత సేవాశ్రమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునీశ్వర నందజీ ఆధ్వర్యంలో సోమవారం మహబూబ్ నగర్ లోని 21 ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ షాషాబ్ గుట్ట ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి.కె.అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేసిన అనంతరం యం.పి.మాట్లాడుతూ పేదల అభ్యున్నతియే భారత సేవాశ్రమ సంఘం పని చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు భారత సేవాశ్రమ సంఘం చేయూత నివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. భారత సేవాశ్రమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వామి మునీశ్వర నంద జీ మాట్లాడుతూ సంఘం సేవలను మరింతగా విస్తరిస్తామని అన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ మార్గదర్శనంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల్లో గత 17 ఏళ్లుగా విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ మాట్లాడుతూ భారత సేవాశ్రమ సంఘం అందిస్తున్న సేవలు అమోఘమన్నారు. ఈ కార్యక్రమంలో బి జె పి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కిరణ్, లయన్ జితే%శ్%దర్, ఆయా పాఠశాలల హెచ్ యం లు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచాలి

విద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, జూన్ 23 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్యను గణనీయంగా పెంచేందుకు ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల విద్యాశాఖ అధికారులు క్లస్టర్ హెడ్మాస్టర్లతో విద్యార్థుల నమోదు, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, ఉపాధ్యాయుల నియామకాలు సైతం జరిగినందున ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వనపర్తి జిల్లాలో గోపాల్ పేట, ఎదుల, రేవల్లి మండలాల్లో విద్యార్థుల నమోదు శాతం అత్యల్పంగా ఉందని, ఇందుకు కారణాలేంటని మండల విద్యా అధికారులు, క్లస్టర్ హెడ్మాస్టర్లను ప్రశ్నించారు. అంగన్వాడి కేంద్రాల నుండి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా యం. ఈ ఓ లు, హెడ్మాస్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారం రోజులు మండల విద్యా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి విద్యార్థుల నమోదు శాతం పెంచాలని, రోజువారీ నివేదిక ఇవ్వాలని సూచించారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని, పంపిణీ వివరాలు రోజువారీగా పంపించాల్సిందిగా ఆదేశించారు. 10వ తరగతిలో చేరిన విద్యార్థులు మేథమటిక్ సబ్జెక్ట్ లో ఎవరైతే మందమతిగా ఉన్నారో వారికి జులై ఒకటి నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా విద్యా శాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ ఘని, డి. ఈ. ఒ కార్యాలయ సిబ్బంది, మండల విద్యా అధికారులు, క్లస్టర్ హెడ్మాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తగిలి పాడి ఆవు మృతి




మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 23: మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలో కరెంట్ షాక్ తగిలి పాడి ఆవు మృతి చెందిన ఘటన సోమవారం నాడు చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే చౌదర్పల్లి గ్రామంలో గ్రామస్తులు బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం చౌదర్పల్లి గ్రామానికి చెందిన కావలి భీమయ్య పాడిఆవు సోమవారం తన ఆవును మేత మేపి సాయంత్రంఇంటికి కొట్టుకొనివెళ్తున్న సమయంలో గ్రామ సమీపంలోని ట్రాన్స్ఫార్మర్ బుడ్డిల దగ్గర ఉన్న కంచకు ఆవు తగలడంతో అక్కడికక్కడే షాక్ తో మృతి చెందింది. ఆవు విలువ సుమారు 80 వేలు ధర పెట్టి కొన్నానని ప్రతిరోజు ఆవు ఇచ్చే పాలతో తన కుటుంబా పోషణ చూసుకునేవాడినని రైతు బోరున విలపించాడు బాధిత రైతునుప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# ఐజ మునిసిపల్ ఇంజనీర్ రాజశేఖర్‌కు విధుల్లో పునర్నియామకం

**నిర్లక్ష్య ఆరోపణలపై నిజానిజాలు నిరూపణతో సస్పెన్స్ రద్దు**





GOVERNMENT OF TELANGANA
COLLECTORATE:: JOGULAMBA GADWAL
(Rule 8(5)(c) of T.S Civil Services (C.C.A.) Rules, 1991)

No.F3/229/2024 Date: 20.06.20

PROCEEDINGS

PRESENT: Sri B.M. Santosh, IAS.,
Collector & District Magistrate,
Jogulamba Gadwal District.

Sub: - Public Service – Municipality Department – Jogulamba Gadwal District – Ieeja Municipality – Sri R. Rajashekhar, MAE, O/o Ieej Municipality sheer negligence in his duties- Placed under suspension – Revoked suspension – orders issued.

Ref: 1. This Office Suspension Order Progs. No. Even Dt: 20.05.2025.
2. A/o Sri R. Rajashekhar, Municipal Assistant Engineer, preser Suspension under, Dt; 30.05.2025.
3. Instructions for revocation of suspension by the Collector, Jogulamba Gadwal, Dt: 17.06.2025

****

ORDER:-

Whereas, an order placing Sri R. Rajashekhar , MAE, O/o Municipality under suspension was deemed to have been mad Collector and District Magistrate, Jogulamba Gadwal Distric 20.05.2025 vide reference 1st read above.

Whereas, on review and consideration of further his explai received from Sri R. Rajashekhar , MAE, O/o Ieeja Municipalit reference 2nd read above, it has been found appropriate to revo suspension order

Now, therefore, in exercise of the powers conferred by claus sub -rule(5) of Rule 8 of the Telangana State Civil Services (Classifi Control and Appeal) Rules, 1991, hereby revoked the said or suspension with immediate effect. He is directed to report back t immediately and discharge his responsibilities diligently.

Further the period of suspension shall be regularized as per leaves in terms of leave rules.

Sd/-
Collector & District Mag
Jogulamba Gadwal

//Attested//

Superintendent – F

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 23:** జోగులాంబ గద్వాల జోగులాంబ గద్వాల జిల్లా ఐజా మునిసిపాలిటీలో మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎంఎఈ గా పని చేస్తున్న రాజశేఖర్‌ను విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న కారణంతో మే 20న జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.అయితే ఆయనచేసమర్పించబడిన వివరణలను పరిశీలించిన తరువాత,జిల్లా కలెక్టర్ బి, యం,సంతోష్ జూన్ 20న ఆయన సస్పెన్షన్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.తెలంగాణ సివిల్ సర్వీసెస్ నియమావళి, 1991 ప్రకారం జారీ చేసిన ఈ ఉత్తర్వుల్లో, రాజశేఖర్‌ను వెంటనే విధుల్లో చేరి బాధ్యతలు నిబద్ధతతో నిర్వర్తించాలని ఆదేశించారు.సస్పెన్షన్‌లో గడిచిన కాలాన్ని సెలవులుగా పరిగణించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులకు అనుగుణంగా, ఐజా మునిసిపాలిటీలో ఆయన తిరిగి విధుల్లో చేరనున్నారు. ఈ నేపథ్యంలో మునిసిపాలిటీలో అభివృద్ధి పనులు మరింత చురుగ్గా సాగే అవకాశం ఉందని స్థానిక అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# నేటితో పూర్తికానున్న రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ

- జిల్లాలో పండుగ వాతావరణంలో రైతులు
- రైతులతో వీడియో కాన్ఫరెన్స్ లో ముచ్చటించనున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి
- జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్



**వనపర్తి ప్రతినిధి, జూన్ 23 (ప్రజా జ్యోతి):** ఏవానకాలం పంటకు రైతు భరోసా డబ్బులు నేటితో రైతులందరి ఖాతాల్లో జమచేయడం పూర్తి కానున్న నేపథ్యంలో జిల్లాలోని రైతులు పండగ జరుపుకొనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. నేడు సాయంత్రం ఐదు గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని సెక్రటేరియట్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం నుండి రాష్ట్రంలోని రైతులందరితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముచ్చటించనున్న నేపథ్యంలో వనపర్తి జిల్లాలోని 43 రైతు వేదికల వద్ద లైవ్ టెలికాస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోమవారం సాయంత్రం వరకు వనపర్తి జిల్లాలోని 171405 మంది రైతులకు రూ. 196.49 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో 327492 ఎకరాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన వారికి మంగళవారం సాయంత్రం వరకు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని తెలియజేశారు. వానకాలం పంట సాగుకు సరైన సమయంలో ప్రభుత్వం ద్వారా పెట్టుబడి సాయం అందించినందుకు రైతులు చాలా ఆనందంతో ఉన్నారని, నేడు ముఖ్యమంత్రితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగే ముఖాముఖి కార్యక్రమానికి రైతులు రైతు వేదుకలకు చేరుకోవాలని కోరారు. సాయంత్రం 4.30 వరకు రైతులందరూ కోలాహలంగా రైతు వేదికల వద్దకు చేరుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతులను విజ్ఞప్తి చేశారు.

# నూతన జిల్లాఎక్సైజ్ అధికారిగా పదవి బాధ్యతలు

ఎం సుధాకర్.



**మహబూబ్ నగర్ బ్యూరో (ప్రజా జ్యోతి) జూన్ 23:** నూతన జిల్లా ఎక్సైజ్ అధికారిగా సోమవారం నాడు పదవి బాధ్యతలు చేపట్టారు అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలు నాయకులు అందరూ కలిసికట్టుగా ఉండి సహకరించాలని ఆయన తెలిపారు. ప్రజలు నాయకులు మా ఎక్సైజ్ శాఖకు ఆటంకం కలిగించకుండా చూడాలని ఆయన అన్నారు. ఎక్సైజ్ శాఖకు సంబంధించిన నేరాలను కట్టడి చేయడానికి అందరూ సహకరించి వారి వారి సలహాలు సూచనలు ఇస్తూ ముందుకు సాగాలని ఆయన తెలిపారు. ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి శాఖకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.నేరాలను కట్టడి చేయడానికి జిల్లావ్యాప్తంగా ప్రజలందరూ సహకరిస్తేనే ఎక్సైజ్ శాఖాపరమైన సమస్యలను పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని అన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా రెడ్ క్రాస్ అంబులెన్స్ ప్రారంభం




**మహబూబ్ నగర్ జూన్ 23 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీకి బహుకరించిన అంబులెన్సు ను జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించారు. సోమవారం మహబూబ్ నగర్ లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూ 22 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో యూనియన్ బ్యాంక్ ఫౌండేషన్ రెడ్ క్రాస్ కు అందజేసిన సెంట్రల్ ఏసీ అంబులెన్స్ ను జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న రెడ్ క్రాస్ కు యూనియన్ బ్యాంకు అంబులెన్స్ ను బహుకరించడం అభి నందనీయమని బ్యాంకు అధికారుల ప్రశంసనీయం అన్నారు. అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని రెడ్ క్రాస్ ప్రతినిధులకు సూచించారు. రాష్ట్ర స్థాయిలో మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ కు రక్త సేకరణలో ప్రథమ స్థానం రావడం అభినందనీయమని పాలక కమిటీ సభ్యులను ప్రత్యేక గా అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ కె . భాస్కర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆర్.సత్యనారాయణ, మేనేజర్ మురళీ కృష్ణ, రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, వైస్ చైర్మన్ డాక్టర్ శామ్యూల్, రాష్ట్ర, జిల్లా యం సి సభ్యులు లయన్ రమణయ్య, తిరుపతి రెడ్డి, మేనేజర్ నరసింహా , సిబ్బంది వసుంధర, లత, రవి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి,ముఖాముఖీ కార్యక్రమం


జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి యంజె. సుధాకర్ నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్23:** వానాకాలం 2025 కి సంబంధించి పంట సాగు కై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా రేపు అనగా (24, జూన్) సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, హైదరాబాద్ నుండి రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు,ఈ కార్యక్రమాన్ని జిల్లాలోనీ (38) రైతు వేదికలలో పండుగ వాతావరణం లో నిర్వహించేందుకు ప్రతి రైతు వేదిక వద్ద అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు డిఏఓ పేర్కొన్నారు,ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్ గా మండల స్థాయి అధికారులు నియమించి, రైతు వేదికల వద్దకు ప్రజాప్రతినిధులు రైతులు చేరుకునేలా ఆదేశాలు జారీ చేసినట్లు, జిల్లాలో 173317 మంది రైతులకు రైతు భరోసా రూపాయలు 2446990536 డబ్బులు వారి వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి యమ్ జె.సుధాకర్ తెలిపారు.కావున జిల్లాలోని రైతులందరూ సంబంధిత రైతు వేదికలలో ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు.

# నేటితో పూర్తికానున్న రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ

- జిల్లాలో పండుగ వాతావరణంలో రైతులు
- రైతులతో వీడియో కాన్ఫరెన్స్ లో ముచ్చటించనున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి
- జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్



**వనపర్తి ప్రతినిధి, జూన్ 23 (ప్రజా జ్యోతి):** వానకాలం పంటకు రైతు భరోసా డబ్బులు నేటితో రైతులందరి ఖాతాల్లో జమచేయడం పూర్తి కానున్న నేపథ్యంలో జిల్లాలోని రైతులు పండగ జరుపుకొనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. నేడు సాయంత్రం ఐదు గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని సెక్రటేరియట్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం నుండి రాష్ట్రంలోని రైతులందరితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముచ్చటించనున్న నేపథ్యంలో వనపర్తి జిల్లాలోని 43 రైతు వేదికల వద్ద లైవ్ టెలికాస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోమవారం సాయంత్రం వరకు వనపర్తి జిల్లాలోని 171405 మంది రైతులకు రూ. 196.49 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో 327492 ఎకరాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన వారికి మంగళవారం సాయంత్రం వరకు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని తెలియజేశారు. వానకాలం పంట సాగుకు సరైన సమయంలో ప్రభుత్వం ద్వారా పెట్టుబడి సాయం అందించినందుకు రైతులు చాలా ఆనందంతో ఉన్నారని, నేడు ముఖ్యమంత్రితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగే ముఖాముఖి కార్యక్రమానికి రైతులు రైతు వేదికలకు చేరుకోవాలని కోరారు. సాయంత్రం 4.30 వరకు రైతులందరూ కోలాహలంగా రైతు వేదికల వద్దకు చేరుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతులను విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

- భారీగా తరలివచ్చిన అభిమానులు
- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్.పి మల్లు రవి, ఎమ్మెల్యే లు
- విజయవంతమైన రక్తదాన శిబిరం



**నాగర్ కర్నూల్ : జూన్ 13(ప్రజా జ్యోతి** నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయం లో సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి సరిత దంపతులచే సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు.అనంతరం క్యాంప్ కార్యాలయంలో రక్తదానశిబిరం ఏర్పాటు చేయగా యువకులు,కార్యకర్తలు,అభిమానులు భారీగా తరలి వచ్చి 400 మందికి పైగా రక్తదానం చేశారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలనుండి తరలి వచ్చిన పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపి కేక్ లు కట్ చేసి స్వీట్లు, తినిపించారు.పలువురు అధికారులు,వ్యాపార, వర్తక సంఘాలు,యువజన సంఘాల నాయకులు, జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ,గ్రంథాలయ ఛైర్మన్ రాజేందర్ శుభాకాంక్షలు చెప్పారు.తండ్రి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి,వేద పండితులు ఆశీర్వచనాలు ఇచ్చారు.అనంతరం జిల్లా ఆసుపత్రిలో రోగులకు భోజనం ఏర్పాటు చేశారు.భారీగా తరలి వచ్చిన ప్రజలకు సాయి గార్డెన్స్ లో భోజనాలు ఏర్పాటు చేశారు. నా జీవితం ప్రజాసేవకే అంకితం : -ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నా జీవితం ఇక ప్రజా సేవకే అంకితమని ఓ డాక్టర్ గా ఉండి చేసిన సేవకంటే రాజకీయంలో ప్రజలకు చేస్తున్న సేవ ఎంతో సంతృప్తి ఇస్తుందని,నాన్న ఎంఎల్సీ దామోదర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ చివరి శ్వాస వరకు రాజీయాల్లో ప్రజా సేవకే అంకితం అవుతానని,నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం, అండదండలతో రాబోయే కాలంలో నాగర్‌కర్నూల్ ను విద్యా,వైద్యపరంగా అభివృద్ధి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలనాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రజావాణికి 14 ఫిర్యాదులు



**నాగర్ కర్నూల్ : జూన్ 23(ప్రజా జ్యోతి** జిల్లా ఎస్ పి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లోని పలు ప్రాంతాల నుండి 14 మంది ఫిర్యాదు లు వచ్చాయని ఎస్.పి కార్యాలయ అధికారులు తెలిపారు.ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులలో భూతగాదా గురించి 7,తగు చర్యకు న్యాయం గురించి 7 ఫిర్యాదులు వచ్చాయని పి.ఆర్.ఓ తెలిపారు.

# ఎస్సీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ సివిల్స్ కోచింగ్ కర పత్రాలను విడుదల చేసిన ఎస్సీ డీడీ ఉప సంచాలకులు



**మహబూబ్ నగర్ జూన్ 23 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** ఎస్సీ స్టడీ సర్కిల్, హైదరాబాద్ బంజారా హిల్స్ నందు 2025-26 లో నిర్వహించే 10 నెలల సివిల్స్ ప్రిలిమ్స్ మరియు మెయిన్స్ రెసిడెన్షియల్ కోచింగ్ ప్రోగ్రామ్ కు సంబందించిన కర పత్రాలను షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు డి. సునీత విడుదల చేశారు. ఈ శిక్షణ కు ఉమ్మడి జిల్లాలో గల అర్హత గల ఎస్సీ, ఎస్టీ మరియు బీసీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. తేదీ: 07.07.2025 లోగా వెబ్సైటు నందు దరఖాస్తులు చేసుకోవాలని ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాదం బ్. ఈ కార్యక్రమం లో మహబూబ్ నగర్ ఏ ఎస్ సీ డి ఓ సుదర్శన్, జడ్చర్ల ఎస్ సీ డి ఓ కన్యాకుమారి , మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పాత్రికేయ మిత్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 23:** పాత్రికేయ మిత్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మెట్టు గడ్డ ప్రాంతంలోని ప్రెస్ క్లబ్ లో ముడా నిధులతో ఏర్పాటు చేసిన బోరు మోటారు ఆర్వో వాటర్ ప్లాంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ పాత్రికేయ మిత్రులు అందరూ ఐక్యంగా ఉండాలని ఎలాంటి అసమానతలు ఉండకూడదని మీరంతా జర్నలిస్టులు అనే భావన ఉండాలన్నారు. ప్రజలకు మంచి జరగాలని తాను రాజకీయాలకు వచ్చినట్లు ఆయన తెలిపారు. అందరినీ కలుపుకొని ముందుకు పోవాలని మీ సమస్యలను నా దృష్టికి తీసుకురావాలని ఒక్కోక్కటి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.సుప్రీంకోర్టు జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వకూడదని సూచించిందని అందుకే భవిష్యత్తు లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.మీరు తొందర పడితే నష్టపోయే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.అందరిని దృష్టిలో ఉంచుకుని తొందర నిర్ణయాలు తీసుకోవడం లేదని ఆయన తీసుకోవాలన్నారు. ప్రెస్ క్లబ్ లో క్రమం తప్పకుండా ప్రెస్ మీట్ లు ఏర్పాటు చేసేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్.మారేపల్లి సురేందర్ రెడ్డి.తఖి. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నరేందర్ చారి. ప్రధాన కార్యదర్శి నరేందర్. కోశాధికారి పల్లెమోని యాదయ్య. జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి..

**దేవరకద్ర జూన్ 23 ప్రజా జ్యోతి** త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు ఇప్పటినుంచే సిద్ధం కావాలని నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి,నియోజకవర్గ కేంద్రం పార్లమెంట్ కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి కోరారు. సోమవారం నియోజకవర్గ కేంద్రం పార్లమెంట్ కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి నివాసంలో కొండా ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. తదుపరి భారతీయ జన సంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ 71 వ దివస్ ను పూలమాల వేసి మౌనం పాటించి నివాళ్లు అర్పించారు. భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ప్రశాంత్ రెడ్డి, సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ అసమర్థత ను ఎండగాడుతూ, అమలు చేయని హామీలను ప్రజలకు తెలియజేసి హామీలను నెరవేర్చి వరకు ప్రభుత్వంపై పోరాడాలని నాయకులకు పిలుపునిచ్చారు. పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూకేంద్ర తొలి పరిశ్రమల శాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి ఆర్టికల్ 370 కాశ్మీర్ ను భారత్ లో అంతర్భాగంగా చూడాలని కాశ్మీర్ కు బయలుదేరిన ముఖర్జీని 11 రోజుల్లోనే మరణించే పరిస్థితిలను కల్పించిన కాంగ్రెస్ విధానాలను ఎండగట్టడం జరిగింది. వారి బలిదానం కారణంగా ఒక దేశంలో రెండు జెండాలు రెండు ప్రధానులు, రెండు రాజ్యాంగాలు విధానం రద్దు కావడం జరిగిందని కార్యకర్తలకు తెలిపారు. మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ ముఖ్యఅతిథిగా వచ్చేనెల 4



న సమావేశం ఉంటుందని ప్రశాంత్ రెడ్డి, తెలియజేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పార్టీ అభ్యర్థులను నిలపడానికి నాయకులు సన్నద్ధం కావాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా వడ్లకు 500 బోనస్, రుణమాఫీ ఇవ్వాలని ఈనెల 30-06-2025 రోజున అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమం చేపట్టి తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించాలని కొండ ప్రశాంత్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యజ్ఞ భూపాల్ రెడ్డి, వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి, దేవరకద్ర మండలాధ్యక్షులు కృష్ణంరాజు, అసెంబ్లీ కో కన్వీనర్ కురువ రమేష్, అసెంబ్లీ కో కన్వీనర్ భరత్ భూషణ్, జిల్లా నాయకులు మాధవరెడ్డి, గట్టు మల్లేష్, గాల్ రెడ్డి, దాబా శ్రీనివాస్ రెడ్డి,రాజ్ గోపాల్ రెడ్డి అన్ని మండలాల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల హక్కులను కాపాడుకుందాం



**-కలెక్టర్ ద్వారా ప్రధాన మంత్రికి విశ్రాంత ఉద్యోగుల వినతి**

**నాగర్ కర్నూల్ : జూన్ 23ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగస్తుల సంఘం,ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపుమేరకు పెన్షనర్ల హక్కులను కాపాడటానికి బృహత్తర విజ్ఞాపన పత్రాన్ని ప్రధాన మంత్రికి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ద్వారా సమర్పించారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ పెన్షనర్ల కు ఆశనిపాతంగా మారిన ఫైనాన్స్ బిల్లునుఉప సంహరించుకునేటట్లు చర్యలు తీసుకొనుటకు ప్రధానమంత్రికి సమర్పిస్తున్నామని,చట్టం ప్రకారం ఏ పెన్షన్ రూల్స్ కు సంబంధం లేకుండా ప్రభుత్వ పెన్షనర్లను వేరు గ్రూపులుగా విభజించే అధికారం కేంద్ర ప్రభుత్వం దాఖలు పరుచుకుందని,అలా వేరు చేసి వేతన సవరణ సంఘం సిఫారసులను పాత పెన్షనర్లకు కాకుండా కొత్తగా రిటైర్ అయిన వాళ్లకు మాత్రమే వర్తించేందుకు తనకు అధికారం ఉందని తెలియజేసిందని,పెన్షనర్లను 1వ,జనవరి 26 కు ముందు రిటైర్ అయిన వారు తర్వాత రిటైర్ అయిన వారు అనే విధంగా రెండు వర్గాలుగా విభజించి జనవరి 2026 తర్వాత పెన్షనర్లకు మాత్రమే నూతన వేతన సంఘ సిఫారసులు వర్తింపజేసే అధికారం ఈ చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం కైవసం చేసుకుందని పెన్షన్ సవరణ అర్హతగల గ్రూపుకు ఎప్పటినుంచి పెన్షన్ సవరణలను అమలుపరచాలి అనే విషయంలో ప్రభుత్వానిదే అధికారం అన్నది ఈ చట్ట సారాంశమని అన్నారు.ఇది డిఎస్ నకారా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు విరుద్ధమని, పార్లమెంట్లో చట్టరూపం దాల్చింనందున అన్ని రాష్ట్రాలు అమలుపరిచే ప్రమాదం ఉందని కేంద్ర బాటనే రాష్ట్రాలు అనుసరిస్తాయని దీన్ని ఇప్పుడే అడ్డుకోకపోతే పెన్షనర్లు అరకొర పెన్షన్లతో జీవితం గడపాల్సిన పరిస్థితి వస్తుందని,ఈ పరిణామం నుండి పెన్షనర్లను కాపాడటానికి దేశవ్యాప్తంగా జిల్లా మెజిస్ట్రేట్ ల ద్వారా బృహత్తర విజ్ఞాపన పత్రం సమర్పిస్తూ ఈ చట్టాన్ని ఉపహరించుకునే టట్లు చర్యలు గైకొనుటకై ప్రధానమంత్రి గారిని కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జే.రామచంద్రారెడ్డి,ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి వెంకటశెట్టి,సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు వార్డెన్ చెన్నయ్య,మండల శాఖ అధ్యక్షులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి,కార్యదర్శి యుగంధర్ రెడ్డి,గోవర్ధన్,కొల్లాపూర్,అచ్చంపేట, కల్వకుర్తి,బిజినేపల్లి,పాలెం శాఖల విశ్రాంత ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## పాఠశాల తరగతి గదులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : జూన్ 23ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 3 వ, వార్డులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నూతన తరగతి గదులు నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పార్లమెంట్ సభ్యులు డాక్టర్.మల్లు రవితో కలిసి శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మాజీ కౌన్సిలర్ లు, మాజీ సర్పంచ్,నాయకులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**-ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ : జూన్ 23ప్రజా జ్యోతి** సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్ల రాజేశ్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బిన్ మహఫూజ్ మస్జిద్ ఆవరణలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పూల వ్యాపారి,కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ ఖాదర్ ఆధ్వర్యంలో పేదలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి,ఎంపీ డాక్టర్ మల్లు రవి ముఖ్యఅతిథిగా పాల్గొని పేదలకు దుస్తులను పంపిణీ చేశారు.సందర్భంగా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు.కులం మతం భేదాభిప్రాయం లేకుండా సమాజంలోని అన్ని వర్గాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారద్యంలో ముందుకు వెళు న్నామన్నారు. నా జన్మదినం సందర్భంగా ఖాదర్ సామాజిక సేవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు హబీబ్ ఉర్ రెహమాన్,మార్కెట్ కమిటీ అధ్యక్షుడు రమణారావు,ముస్లిం మత పెద్దలు సాదిక్ పాషా, హబీబ్ ఖాన్,సయ్యద్ రఫియుద్దీన్,షేక్ ఫరీద్ అహ్మద్,పి.అబ్దుల్లా ఖాన్,మాజీ కౌన్సిలర్ మహమ్మద్ నిజాం, ఎద్దుల రాధాకృష్ణ, ఖాజా బాబా లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మదర్సా విద్యార్థులకు, పేద ముస్లిం లకు దుస్తులు పంపిణీ చేశారు.